PUBLISHED SIMULTANEOUSLY FROM MADRASS VIJAYAWADA

ప్రజల మన పత్రిక
భారతి
ప్రతినెల తప్పక చదవండి

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం: 60
సంచిక: 202
పుటలు 4 వెల: 16 పైసలు
(విజయవాడ్వారా 21 పైసలు)

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందాదారులకు
సాధారణపోస్టు ద్వారా — రూ. పై. — రూ. పై.
ఏడాదికొక్కసారి చందా 26-00 31-20
అర్ధ సంవత్సరం 13-00 15-60
3 మాసములకు 6-50 7-80

సూయజ్ పట్టణానికి మూడు వైపుల సమితి సేనల పహరా

కైరో, అక్టోబరు 29: సూయజ్ పట్టానికి మూడువైపులా సమితి సైనికుల పహరా ప్రారంభమైంది.

పట్టానికి దక్షిణ, ఉత్తర దిశలలో ఫిన్లాండ్ సైనికులు కాపలాకాస్తూ వుండగా తూర్పు వైపున స్వీడిష్ సైనికదళం గస్తీ ఏర్పాటైంది.

30 మందిపైచిలుకు ఫిన్నిష్ సైనికులు, సూయజుపట్టానికి దక్షిణకొసన ఇస్రాయిల్—ఈజిప్టుశ్రేణులకుమధ్య స్థావరాల్లో ప్రవేశించి శాంతి పునరుద్ధరణ చర్యలకు ఆయత్తం అయినారు. మరో 30 మంది పట్టం ఉత్తరపు చివర యిదేవిధమైన కట్టుదిట్టాలకు పూనుకున్నారు.

ఫిన్నిష్ సైనిక దళం ఒకటి, మొన్న రాత్రంతా కైరో సూయజు రోడ్డుమీద గడిపినమీదట, చివరకు నిన్న సాయంత్రం సూయజు పట్టంలో ప్రవేశించిందని సమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు. సూయజు పట్టం ఈజిప్టు అధినంలోనే వుంది.

ఒక స్వీడిష్ సైనికదళం గూడా ఇన్మేలియా చేరుకొని, సూయజు కాలువ పడమటి గట్టు వైపున, పట్టానికి తూర్పుగా ఒక స్థావరంలో ప్రవేశించిందని ఆయన తెలిపారు.

సమితి ప్రతినిధి అంతకుముందు ఒక ప్రకటన చేస్తూ శనివారం రోజున సూయజు పట్టంలో ప్రవేశించటానికి యత్నించిన సమితి ఫిన్లిష్‌దళం, నగరానికి 10 కిలోమీటర్ల దూరంలో ఆపివేయబడిందని పేర్కొన్నారు.

60 మంది సైనికులున్న ఆ దళం ఆ రాత్రి అక్కడే గడిపింది. తిరిగి ఆదివారం వాడు నగరంలో ప్రవేశించటానికి వారు యత్నించగా, టాంకులు వద్దతుగా వున్న ఇస్రాయిల్ సైన్యం వారిని వెనుకకు మళ్లించిందని ఆయన చెప్పారు. మరో 140 మంది ఫిన్నిష్ సైనికులు యీ దళంలో చేరటానికి విన్న కైరోనుంచి బయలుదేరారు.

ఈజిప్టుపై ఇస్రాయిల్ ఆరోపణ

ఇది యిలా వుంటగా సూయజు కాలువ పడమటి గట్టువైపున ఈజిప్టు రాకెట్ల తోను, ఫిరంగులతోను తన సైన్యంపై కాల్పులు జరిపినట్లు ఇస్రాయిల్ ఆరోపించింది.

సమితి సహాయక దళానికి ఉద్దేశించబడిన ఒక రవాణా మార్గంపై ఈజిప్టు బలాలు కాల్పులు జరిపాయని ఇస్రాయిల్‌కు చెందిన లెఫ్టినెంట్ జనరల్ హెహాయిమ్ బార్ లెవ్ ఆరోపించారు. ముట్టడిలో వున్న ఈజిప్టు తృతీయ సైన్యానికి సహాయం ఆందజేయటం కోసం యీ సమితిదళం నియమింపబడింది.

ఈజిప్టు తృతీయ సైన్యానికి వర్తిత రంగంగావున్న ఇస్రాయిల్ బలాలపై ఈజిప్టు సైన్యం కాల్పులు జరిపిందని ఇస్రాయిల్ స్కంధావారం ప్రకటించింది. సూయజు కాలువకు దక్షిణ ప్రాంతంలో నిన్న పగలంతా అనేకసార్లు జరుపబడిన యీ కాల్పుల్లో ఫిరంగులు గూడా ఉపయోగించబడ్డాయని యీ ప్రకటన తెలిపింది.

యుద్ధవిరమణ సంధి ఉల్లంఘన: సమితి సంస్థకు ఇస్రాయిల్ ఫిర్యాదు

దాడి చేయటానికి జరుపబడిన పెక్కు యత్నాలను ఇస్రాయిల్ బలాలు తిప్పికొట్టాయి. మధ్యాహ్నం 12 గంటల సమయంలో—జి.ఎం.టి. 10 గంటలు— భూమి నుంచి అంతరిక్ష లక్ష్యాలను భేదించగల రాకెట్లు, ఇస్మేలియానుంచి కాలువ ప్రాంతంలో విహరిస్తున్న ఒక ఇస్రాయిల్ విమానంపై వేల్చబడ్డాయి అని యీ ప్రకటనలో వుంది.

యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘింపబడినట్లు ఇస్రాయిల్, సమితి పరిశీలకుల సంస్థవద్ద ఫిర్యాదు దాఖలు చేసిందని గూడా యీ ప్రకటన వెల్లడించింది.

యుద్ధఖైదీల సమస్య

ఇస్రాయిల్ ఖైదీలకు సంబంధించిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కోర్కెలకు ఈజిప్టు సమాధానం యిచ్చేవరకు క్షతగాత్రులైన ఈజిప్టు యుద్ధ ఖైదీల తరలింపును జాప్యం చేయాలని ఇస్రాయిల్ నిర్ణయించిందని నిన్న టెల్ అవీవ్‌లో అధికార రీత్యా ప్రకటించబడింది.

క్షతగాత్రులైన ఈజిప్టు యుద్ధఖైదీలు ఎవరూ ఇస్రాయిల్ అధినంలోవున్న ప్రాంతాలనుంచిగాని, లేక ఇస్రాయిల్ ఆస్పత్రినుంచిగాని యింతవరకు తరలింపబడి వుండలేదని యీ ప్రకటన తెలియజేసింది.

3 ఈజిప్టు హెలికాప్టర్ల కూల్చివేత

టెల్‌అవీవ్, అక్టోబర్ 29: సూయజు కాలువ ప్రాంతంలోని ఇస్రాయిల్ స్థానాలపై చొచ్చుకొనివచ్చిన మూడు ఈజిప్టు హెలికాప్టర్లను ఇస్రాయిల్ బలాలు కూల్చివేశాయని అధికారుల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈజిప్టు హెలికాప్టర్లు, మధ్యప్రాచ్య యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, వేటి మధ్యాహ్నం సుమారు ఒంటిగంటకు భారత కాలమానం సాయంత్రం 4—30 టైమ్‌సమాన రంగంలో నిన్న ఇస్రాయిల్ స్థానాలమీదకు వచ్చినప్పుడు ఇస్రాయిల్ విమానాలు వాటిని అడ్డగించాయని యీ ప్రతినిధి చెప్పారు.

ఆ వచ్చిన హెలికాప్టర్లలో రెండింటిని తమ విమానాలు కాల్చివేయగా మూడవ దానిని విమాన విధ్వంసక శతఘ్నులు కూల్చివేశాయని ఇస్రాయిల్ ప్రతినిధి వివరించారు.

ఢిల్లీ పథకంపై తెలంగాణా ఎస్.జి.ఓ. అధ్యక్షుని విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28: తెలంగాణా యస్. జి.వోల సంఘం అధ్యక్షుడు శ్రీరామకృష్ణారెడ్డి, హైదరాబాదు జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.స్వామినాథన్ చేవెళ్ల, వికారాబాద్, పర్గి, తాండూరు, మెదక్‌బల్, ఇబ్రహీంపట్నం, తాలూకాల గ్రామీణ సర్వ సభ్య సమావేశాలకు హాజరై, ఆరుసూత్రాల పథకం వల్ల తెలంగాణాప్రాంతానికి జరిగే అన్యాయాలను వివరించారు.

ముల్కీ నిబంధనలు, ప్రాంతీయసంఘం, ఆరుసూత్రాల పథకంవల్ల రద్దు అవుతాయని, ఆ పథకం తెలంగాణా ప్రయోజనాలకు, ప్రజల న్యాయమైన హక్కులకు విరుద్ధంగా వుందని శ్రీ రామకృష్ణారెడ్డి తమ ప్రసంగంలో వివరించారు.

శ్రీ స్వామినాథన్ మాట్లాడుతూ, తెలంగాణా నాయకులమని చెప్పుకొనేవారి మాటలను విశ్వసించక, సత్వరం రాష్ట్ర విభజనకు అంగీకరించవలసిందని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

రాజధాని ఆంధ్ర కార్యాచరణ సమితి వైఖరిపై స్పష్టీకరణ

ఆరు సూత్రాల పథకాన్ని జంటనగరాల ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ఆమోదించినట్లు, కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ, సమితి నిర్వాహకులైన ఆరుగురు మహిళలు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

కొత్త పథకం గురించిగాని, మరే వ్యవహారం గురించిగానీ నిర్ణయం చేయడానికి సమితి కార్యవర్గంగాని, సర్వసభ్య సమావేశంగాని, జరుగలేదని, సమితినుండి సక్రమమైన ఆమోదం పొందకుండా అధ్యక్షుడు, కార్యదర్శులు పథకాన్ని ఆమోదించినట్లు ఎలా ప్రకటన చేశారో తెలియడంలేదని ఆసంయుక్త ప్రకటనలో వివరించారు. ఈ ప్రకటనపై శ్రీమతులు ఇందిరా రామకృష్ణారావు, ఎ. రుక్మిణీమణి (సమితిఉపాధ్యక్షులు), వి.నరసక్కమ్మ, జి.హేమలత, వి. యజ్ఞప్రభ, కె. సావిత్రి సంతకాలు చేశారు.

శ్రీ యూసఫ్ విజ్ఞప్తి

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీకమలాపతి త్రిపాఠీని తిరిగి నియమించడానికి కాంగ్రెసు అధిష్ఠాన వర్గం తీసుకున్న నిర్ణయం పట్ల శాసనమండలి సభ్యుడు శ్రీ అబూఆసాస్ హర్షాన్ని ప్రకటించారు. అదే పద్ధతిననుసరించి శ్రీ పి.వి.నరసింహారావును మళ్ళీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రకటించాలని ఆయన కోరారు.

శ్రీ యూసఫ్ గురువారం ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. శ్రీ నరసింహారావును రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేటర్లలో అధిక సంఖ్యాకులు కేంద్ర నాయకులకు కొక్కిచెప్పారని ఆయన తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రజాప్రభుత్వ పునరుద్ధరణకు ఆటంకాలు

లక్నో, అక్టోబరు 29: ఉత్తరప్రదేశ్‌లో ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణకు కొన్ని ఆటంకాలు ఏర్పడినట్లు తెలుస్తున్నాయి.

కొత్త ప్రభుత్వానికి శ్రీ కమలాపతి త్రిపాఠీ నాయకుడుగా వుండాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయించినా, మంత్రివర్గం ఏర్పాటు విషయంలో శ్రీ త్రిపాఠీకి కేంద్ర నాయకులకూ మధ్య కొన్నిభేదాలు పొడచూపినట్లు తెలుస్తున్నది. కొత్త సభ్యుల ఏర్పాటును జాప్యం చేయదగు పేచీ ఏమైనా తలఎత్తిందా అని ఢిల్లీ నుండి తిరిగివచ్చిన శ్రీ త్రిపాఠీని పత్రికలవారు ప్రశ్నించగా అలాంటిదేదీ అక్కడా కనిపించలేదని ఆయన జవాబిచ్చారు.

కొత్త మంత్రివర్గపు ఏర్పాటుకు సంబంధించిన అన్ని విషయాలూ పరిశీలనలో వున్నాయనీ, అక్టోబరు 31న ఢిల్లీలో తాము ప్రధానిని కలిసి అన్ని విషయాలూ చర్చించిన మీదట కాని కొత్త ప్రభుత్వపు తుది స్వరూపం విదితంకాదనీ శ్రీ త్రిపాఠీ అన్నారు.

పాత మంత్రులలో ఆరోపణలకు గురియైన కొందరిని తొలగించాలన్న కేంద్ర నాయకుల పట్టుదల శ్రీ త్రిపాఠీకి రుచించలేదనీ, అంతేకాక రాష్ట్రానికి చెందిన కొందరు ఎం. పి. లను కొత్త మంత్రివర్గంలోకి చొప్పించాలన్న అధిష్ఠానవర్గపు ఆలోచన కూడ ఆయనకు గిట్టలేదనీ, ఉపముఖ మంత్రి పదవిని సృష్టించాలన్న సూచనను స్వైతం ఆయన తిరస్కరించారనీ తెలుస్తున్నది.

ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణకు ఈ నెలలో ఆటంకంగా పరిణమించాయనీ, శ్రీ త్రిపాఠీ ప్రదానితో సంప్రదించిన మీదట ఈ సమస్యలు పరిష్కారం కాగలవని భావించబడుతున్నది.

ఈ పరిస్థితిలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణ నవంబర్ మొదటి వారంలో జరుగగలదని అనుకుంటున్నారు.

ఎవరెస్టు శిఖరారోహణ

ఖట్మాండూ, అక్టోబర్ 29: ఇద్దరు జపానీస్ పర్వతారోహకులు గత శుక్రవారం నాడు ఆగ్నేయ దిశమంచి ఎవరెస్టు శిఖరాగ్రం చేరినట్లు తెలుస్తున్నది. వీరిలో ఒకరు షిగియా (28 టోకియో ఉద్యోగి, ఇంకొకరు కాటో (24) కోనియాలో విద్యార్థి.

ఎరువులు దాచిన వ్యాపారుల ఇళ్లపై రైతుల దాడులు

కడప, అక్టోబరు 29: ఇక్కడ రహస్యంగా ఎరువులను అక్రమంగా నిల్వచేసిన, లైసెన్సులేని కొందరు వ్యాపారుల ఇళ్లపై రైతులు దాడులు జరిపి, ఇళ్లలోకి బలవంతపడి ఎరువుల బస్తాలను ఎత్తుకుపోయారు.

అయితే సి. పి. ఐ. కార్యకర్తల సహాయంతో ఈ సమచేసిన రైతులు ఆ వ్యాపారులకు ఎరువుల బస్తాలకుగాను కంట్రోలు ధర—బస్తా ఒకటికి రు. 55లు—చెల్లించి పోయారు.

ఈ సమాచారము తెలిసిన వెంటనే పోలీసులు ఆ వ్యాపారుల ఇళ్ల వద్దకు వెళ్లారు. కాని అప్పటికే సి. పి. ఐ. కార్యకర్తలు, రైతులు అక్కడి నుండి వెళ్లి పోయారు.

వ్యాపారులు మాత్రం ఎలాంటి ఫిర్యాదు చేయలేదు.



ప్రయివేటు ఆలయాలపై ప్రభుత్వ అధ్వర్యం

పట్టాయాపురం, అక్టోబరు 29: తమిళనాడులో ప్రయివేటు దేవాలయాలు నివేశే తీరును పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంఘం 42000 దేవాలయాలను దేవాదాయసంస్థ ఆధ్వర్యంక్రిందకు తీసుకురావడం బాగుంటుందని సిఫార్సు చేసింది.

తిరుచెందూరులోని సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంవారు చేయించిన బంగారు రథానికి శనివారంనాడు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రదేవాదాయ ధర్మాదాయ శాఖలమంత్రి శ్రీ ఎం. కన్నప్పన్ ఈ విషయం తెలియచేశారు. ఇప్పుడు దేవాదాయసంస్థ ఆధ్వర్యంలో 13000 దేవాలయాలున్నాయని ఆయన అన్నారు.

ఈ దేవస్థానంలో అధికంగాఉన్న నిధులతో త్వరలో ఒక ప్రసూతికేంద్రం, ఒక కంటి ఆసుపత్రి నిర్మించడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

తమిళనాడులో దేవాలయాల ఆదాయం 3 కోట్ల నుంచి 8కోట్లకు పెరిగిందని ఆయన తెలియ చేశారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి. వి. ఆదిత్యనార్ 1973—74లో 1500 దేవాలయాల పునరుద్ధరణకుగాను ప్రభుత్వం 6 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.

రు. 4 లక్షల ఖర్చుతో తయారయిన ఈ రథానికి 7కిలోల బంగారం, 8కిలోల వెండి ఉపయోగించినట్లు ఆ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి తెలియ చేశారు.

కాంగ్రెస్ ప్రమేయంలేని ఉద్యమంతో ప్రత్యేకరాష్ట్రం సాధ్యం

విజయవాడ, అక్టోబరు 29: ఆంధ్రులను కాంగ్రెస్ వారు దగా చేశారనీ, వారు లేకుండా ఉద్యమాన్ని కొనసాగిస్తే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించటం తథ్యమనీ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ పీలూ మోడి అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలు రాష్ట్రవిభజన ద్వారా తమ అభీష్టాన్ని సిద్ధింపచేసుకోవటానికి పోరాటం కొనసాగించాలని ప్రాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అన్నారు.

ద్వితీయ జై ఆంధ్రమహాసభ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప 'ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం ఏర్పడిన స్వచ్ఛతను చూసి ఆరు సూత్రాల పథకానికి ప్రజామోదం లభించిందని ప్రధాని కానీ, కేంద్ర నాయకులు కానీ అపోహపడరాదు' అని హెచ్చరించారు.

"పరిస్థితి యిప్పుడేదో ప్రశాంతంగా కనిపిస్తుండవచ్చు. అయితే కేంద్రం తన అభీష్టాలను ప్రజల నెత్తిన రుద్ది రాజకీయ సాహసానికి పూనుకుంటే దాని ఫలితం విషమంగా వుంటుంది. కేంద్ర నాయకులూ రాష్ట్ర నాయకులూ ప్రజల మనోభావాలను అవగతం చేసుకోవాలి. ఉభయ ప్రాంతాల ప్రజలకూ సంతృప్తి కలిగించే విధంగా వారి కోర్కెలను ఎంత మేలుగా తీర్చవచ్చన విషయాన్ని ప్రజాస్వామ్య కార్యవిధానం ద్వారా నిర్ణయించాలి. ఉభయ ప్రాంతాలూ ఆర్థికంగా అభివృద్ధి కావటానికి జాతీయ ప్రగతిలో తమ సముచితస్థానం పొందటానికి యిదొక్కటే మార్గం' అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

"భాషా ప్రయుక్తరాష్ట్రాల కొరకు గట్టిగా పోరాడిన వాళ్ళలో నేను ఒకణ్ణి. అలా ఏర్పాటు చేయబడిన భాషా రాష్ట్రాలు అన్ని రంగాలలో మేలుగా ముందుకు సాగాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ప్రాంతీయ విబేదాలు తలఎత్తాయి. 1969 లో తెలంగాణాలో, క్రిందటేడు ఆంధ్రలో జరిగిన ఉద్యమాల వల్ల ప్రజలు విభజననే కోరుతున్నారన్న విషయం విదితమైంది. అందువల్లనే అంతకుముందు సమైక్య రాష్ట్రాన్ని బలపరచిన మా పార్టీ (సాతకాంగ్రెస్) తన వైఖరిని మార్చుకొని ప్రజల కోర్కెను మన్నించమని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. అయితే ప్రధాని ప్రజల కోర్కెను యింకా పెడచెవిని పెడుతున్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను యింకా అణగద్రొక్కుతూనే వున్నారు.... వేర్పాటు కొరకు తీవ్రంగా పోరాడిన కొందరు ప్రముఖ ఆంధ్రనాయకులు యిప్పుడు 'మౌతక' పాలటం దురదృష్టం.

ప్రజలు ఇలాంటి నాయకులను ఒక కరదీపికగా పెట్టి లక్ష్య సాధన జరిగేవరకూ ఆందోళన కొనసాగించాలి' అని శ్రీ నిజలింగప్ప ఉద్బోధించారు.

ప్రధాని అనుచిత చర్యలవల్ల దేశంలో ప్రజాస్వామ్యానికి క్షీణదశ, నియంతృత్వానికి పైచేయి లభిస్తున్నదని ఆయన అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు అన్ని త్యాగాలూ, అవసరమైతే ప్రాణత్యాగానికి సిద్ధం కావాలని ఆయన ప్రజలను కోరారు.

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ పీలూ మోడి తమ ప్రసంగంలో 'ప్రత్యేకరాష్ట్ర సాధనకై ప్రారంభమైన ఆందోళనలో ఈ నాటి సభలో రెండవ దశ ప్రారంభమైంది' అని అన్నారు. ఈ దశలో లక్ష్యం సిద్ధించేవరకూ పోరాడే శక్తి మీలో వుందని మీరు నిరూపించుకోవలసివుంది. ప్రత్యేక రాష్ట్రవాదుల నాయకులు తమ ఉద్యమంలోకి కాంగ్రెస్ వాదులు దొంగచాటుగా చొరబడటాన్ని నిరోధించటం ఎంతైనా అవసరం.

అట్టి వారివల్ల ఉద్యమం బలహీన పడటమే జరుగుతుంది. కాంగ్రెస్ వారు మిమ్మల్ని దగాచేస్తారనే నేను యిదివరకే హెచ్చరించాను. ఈరోజు అదే నిజమైంది. ప్రత్యేకరాష్ట్రం సాధించి తీరుతాం అంటూ ఢిల్లీ హైదరాబాద్‌లమధ్య చీటికీ మాటికీ తిరుగుతూ వచ్చిన ఆ నాయకులు యిప్పుడు హటాత్తుగా అదృశ్యమైపోయారు. ఇప్పుడు దారు సూత్రాల పథకం ఒకటి తెచ్చిపెట్టారు. ఇది అయిదు సూత్రాల పథకంకన్న సంఖ్యలో ఒకటి ఎక్కువే కాని సరుకులో మేలైనదేమీ కాదు. ఆ అయిదు సూత్రాల పథకాన్ని ఈ ఆరు సూత్రాల పథకాన్ని కూడ ప్రజలు తిరస్కరించారు. బహుశః ఏడు సూత్రాల పథకం ఒకటి తయారులో వున్నా వుండవచ్చు.....'

'ఆంధ్రప్రదేశ్ విభజన వల్ల దేశ విచ్ఛిత్తికి దారితీయటం జరుగుతుందనే కేంద్ర నాయకుల వాదాన్ని నేను అంగీకరించను. రాష్ట్రపు సైజును నిర్ణయించాల్సింది పరిపాలనా సౌలభ్యం మాత్రమే. 22 సూత్రాల పథకం అంటూ ఒకదాన్ని తెచ్చిపెట్టినా ఎలాంటి రాజీకీ సమ్మతించ వలదని ఆంధ్రులను నేను అర్థిస్తున్నాను. మీరు మీ ఉద్యమంలో కాంగ్రెస్ వాదులు చొరబడకుండా చూచుకుంటూ, దాన్ని నిర్మలంగా, ఉదాత్తంగా కొనసాగిస్తే లక్ష్యాన్ని సాధించి తీరుతారు' అని శ్రీ మోడి అన్నారు.

జై ఆంధ్రఫ్రంట్ అధ్యక్షవర్గం సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం కొనసాగించే విషయంలో విలువైన సలహాలు అందచేసినందుకు శ్రీ నిజలింగప్పనూ శ్రీ పీలూమోడీనీ అభినందించారు.

సమావేశానంతరం దాదాపు 500 మంది ప్రతినిధులు పి. డబ్ల్యు. డి. బైదానానికి వూరేగింపుగా వెళ్ళారు. ఆ తరువాత అక్కడ జరిగిన బహిరంగ సభలో నాయకులు ప్రసంగించారు.

ఆరుసూత్రాల పథకంపై ఫ్రాంక్ ఆంధోనీ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 29: ఆంధ్ర



"ముఖ్యమంత్రి అవ్వాలంటే కుస్తీపట్లకూడా బాగా రావాలన్న మాట కదండీ!"

ప్రదేశ్ సమస్యా పరిష్కారానికి ప్రతిపాదించబడిన ఆరుసూత్రాల పథకం చాల ప్రమాదకరమైనదని ఆంగ్లోయిండియన్ నాయకుడు శ్రీ ఫ్రాంక్ ఆంతోనీ విమర్శించారు. "ఈ పథకాన్ని ప్రతిపాదించటం అంటే దేశాన్ని చిందర వందరగా ముక్కలు చెక్కలుగా చేయటానికి ఆహ్వానం యివ్వటమే. ఈపథకం క్రింద యిప్పుడు ఉద్యోగాలు జిల్లాలవారీగా పరిమితమై నివాసయోగ్యతల ప్రాతిపదికపై లభిస్తాయి. ఈ పరిస్థితిలో జాతీయ సమైక్యతను గురించిగానీ, సమాన పౌరస్వత్వాన్ని గురించి గానీ మాట్లాడటం తెలివిమాలిన పని కాగలదు' అని ఆయన అన్నారు

అఖిల భారత ఆంగ్లో ఇండియన్, ఆంగ్లో ఇండియన్ ఎడ్యుకేషన్ సొసైటీ వార్షిక సమావేశాలలో ప్రసంగిస్తూ శ్రీ ఆంధోనీ భారత రాజకీయాలు అధికార రాజకీయాలుగానే కాక గున్నధన రాజకీయాలుగా కూడ పరిణమించాయని అన్నారు.

కుటుంబ కలహం; ఇద్దరు పిల్లల్ని చంపి ఇల్లాలి ఆత్మహత్య

కోయంబత్తూరు, అక్టోబరు 28: గతబుధవారం సాయంత్రం ఇక్కడ 26 సంవత్సరాల వయస్సుకల ఒక స్త్రీ తన ఇద్దరు పిల్లలను (మూడేళ్ళబాలుడు, ఏణ్ణర్థం బాలిక) చంపి తర్వాత తాను ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ కలహం వల్ల ఆమె ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు.

ఆమె పిల్లల వంటిమీద, తనమీద కిరోసిన్ పోసి నిప్పు అంటించినట్లు తెలుస్తున్నది. పిల్లలిద్దరూ అక్కడే కాలి మసియైపోయారు. ఆమె ఒళ్ళుకాలి తీవ్రంగా గాయపడటంతో ఆమెను కోయంబత్తూరు మెడికల్ కాలేజి ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ ఆమె ఆరాత్రి మరణించింది.

నిక్సన్‌కు సాదత్ సందేశం

కైరో, అక్టో 29: ఈజిప్టు అధ్యక్షులు అన్వర్‌సాదత్ అమెరికా అధ్యక్షులు నిక్సన్‌కు ఒక సందేశాన్ని పంపించారని 'అల్ అహ్రాం' వార్తా పత్రిక వెల్లడించింది. తాత్కాలిక విదేశమంత్రి ఇస్మాయిల్ ఫామి ఈ సందేశం తీసుకుని గతరాత్రి వాషింగ్టన్‌కు బయలుదేరారని తెలిపింది. మధ్య ప్రాచ్యంపై భద్రతా మండలి తీర్మానాలు గురించి వారు అక్కడ చర్చించవచ్చునని సూచించింది.

శ్రీ ఫామి రెండు మూడు రోజులు వుంటారు. అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెన్రీ కిసింగర్‌ను కూడా కలుసుకుంటారు.

మధ్యప్రాచ్యంలో శాంతి వెలకోడానికి వీలుగా ఇస్రాయిల్ తన చేతనయినదంతా చేస్తుందని ప్రధానమంత్రి శ్రీమతి గోల్డా మీర్ హామీ నిచ్చారు.

కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ ప్రతినిధితో జరిపిన గోష్ఠిలో శాంతి స్థాపన అవకాశం లేదన్న భావం తమ కెప్పుడూ కలుగబోదని స్పష్టం చేశారు. సంప్రతింపుల ప్రారంభమవడానికి ప్రతి ఘడియ 'శుభముహూర్తమే సమావేశమవడానికి ప్రతిచోటు మంచిచోటే' అన్నారు.

మధ్యప్రాచ్య యుద్ధంలో పశ్చిమ జర్మనీ తటస్థంగా ఉండడాన్ని విదేశాంగ మంత్రి వాల్టర్ సీల్ గట్టిగా సమర్థించారు. నిన్న రాత్రి టెలివిజన్‌లో మాట్లాడుతూ అమెరికా తన ఉద్దేశాలు గురించి ఐరోపా మిత్రరాజ్యాలకు చెప్పనేలేదని ఆరోపించారు. ఆయుధాల సరఫరాలపై జర్మనీ విధించిన నిషేధం గురించిన తగాదా మూలంగా తీవ్ర పరిణామాలు గానీ ఉత్పన్నం కాబోవని భావిస్తున్నట్లు చెప్పారు. ఆ పరిణామాలు వేరే విధంగా ఉంటాయన్నారు. అసలింతకూ ప్రపంచంలో వేరే ఏప్రాంతంలో నయినా సంఘర్షణ సంభవిస్తే సైనిక మండలంలో చేరిన రాజ్యాలు ఎలా వ్యవహరించాలి అనే దానిని గురించి వప్పందానికి వచ్చి వుండలేదన్నారు.

నవంబరునుంచి 148 రైళ్ల వేగం హెచ్చింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 29: క్రొత్త రైల్వే టైంటేబుల్ నవంబరు 1 నుంచి అమలులోకి రావడంతో 148 రైళ్ల వేగం బాగా అధికం చేయబడుతుంది. వాటిలో 52 మెయిలు, ఎక్స్‌ప్రెస్ బండ్లు కూడా చేరి వున్నవి.

దక్షిణాదిన సికింద్రాబాదు— బొంబాయి ఎక్స్‌ప్రెస్‌కు డీజిల్ ఇంజను తగిలించబడుతుంది. దాని ఫలితంగా రైలు వేగం హెచ్చుతుంది. ప్రయాణకాలంలో 80 నుంచి 85 ని వరకు తగ్గిపోతుంది. పైగా నాలుగు కోచీలు కూడా తగిలిస్తారు.

మద్రాసు— టాటా నగరు ఎక్స్‌ప్రెస్ మద్రాసు నుంచి వెళ్లేటపుడు 70 ని. ప్రయాణ కాలంలో తగ్గుతుంది. అలాగే టాటానగరు ఎక్స్‌ప్రెస్ టాటానగరునుంచి వచ్చేటపుడు ప్రయాణకాలంలో 50 ని. తగ్గుతుంది.

మద్రాసు— తిరుచి మధ్య నడిచే రాక్ ఫోర్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణ కాలంలో 40 నుంచి 50 ని. వరకు తగ్గిపోతుంది. ఆ మార్గాన నడిచే మరో ఎక్స్‌ప్రెస్ వేగం కూడా హెచ్చుతుంది. 40 నుంచి 45 ని. వరకు కలిసి వస్తుంది.

అభిప్రాయాలు వెలడించే హక్కు నాకూ ఉంది
స్వపరిపాలనాధికారంపై ప్రధాని ప్రకటన

కోయంబత్తూరు, అక్టోబరు 29: ప్రస్తుతం తమ దక్షిణదేశ పర్యటనలో సంస్థాకాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజును కలిసే అవకాశం ఏమీలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఖోళికోడ్‌నుంచి బెంగుళూరు వెళ్లేమార్గంలో ఇక్కడ తమను కలిసిన పత్రికలవారికి నిన్న తెలియచేశారు.

ఒక పత్రికావిలేఖరి శ్రీ కామరాజును కలుసుకోదలచారా అని అడిగిన ప్రశ్నకు ఆమె ఈ సమాధానం యిచ్చారు.

అయితే భవిష్యత్ కార్యక్రమం మేమిటి అని అడుగగా, 'నేను ఎప్పుడూ ప్రజలను కలుసుకోడంలో నిమగ్నమై ఉండగా భవిష్యత్‌ను గురించి నేనెలా చెప్పగల' నన్నారు.

పాండిచ్చేరి, కోయంబత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఉపఎన్నికలు ఎప్పుడు జరిగేదీ తమకేమీ తెలియదని మరో ప్రశ్నకు బదులు చెప్పారు.

స్వపరిపాలనాధికారం గురించిన డి. యం. కె. కోర్కెపై ఇటీవల తమ ప్రసంగంలో తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి విమర్శను ప్రస్తావించి, ఆ సమస్యపై అభిప్రాయాలు వెలడించే హక్కు తమకు ఉన్నదన్నారు.

స్వపరిపాలనాధికారం లేకుండా ప్రధాని మాత్రం ఎలా పనిచేయగలదని, ఆమె ప్రశ్నించారు.

ప్రావిడెంటు ఫండ్ సవరణ చట్టం నవంబరు నుంచి అమలు

న్యూఢిల్లీ, అక్టోబరు 29: పార్లమెంటు గత సమావేశంలో ఆమోదించిన ఉద్యోగుల ప్రావిడెంటు ఫండ్ సవరణ చట్టం నవంబరు 1 నుంచి అమలులోకి వస్తుంది. భారత ప్రభుత్వం నిన్న ఆ విధంగా ఒక ప్రకటన విడుదల చేసింది.



విద్యా విధానంపై కాజీపేట ఉన్నత పాఠశాలలో సదస్సు

కాజీపేట, అక్టోబరు 28: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యిటీవల విద్యా విధానంపై సదస్సుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్

గంటల పంచాంగం

ప్రమాది సం. కార్తీక శుద్ధ చవితి 1973 అక్టోబరు 30 మంగళవారం శుద్ధ చవితి సా. 2—57, జ్యేష్ఠ సా. 12—17. వర్జ్యం రా. 9-18 ల 11-06 కు. 1973 అక్టోబరు 31 బుధవారం శుద్ధ పంచమి సా. 4-34 మూల సా. 3-20, వర్జ్యం సా. 1-32 ల 3-20 కు వర్జ్యం రా. 2-12ల4 01కు.

శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1922—1972)

ఆంధ్రపత్రిక

ఉత్తరలేఖన యిచ్చిరించిన
నరవలి యిచ్చియిన లవి మహంబునకగు దా
పొరుటకు గని పేర్కుకుని
నరాయణము నరసి దర్శనపదము కెక్కిన
మహాపాతకుడు)

ప్రమాది సం. కార్తీక శుద్ధ. చవితి
మంగళవారం

ఇస్రాయిల్ షరతులు

ఇస్రాయిల్ విదేశాంగమంత్రి శ్రీ అబ్బాఇబాన్ శాంతిసాధనకి కొన్ని షరతులు చెప్పారు. అరబ్—ఇస్రాయిల్ తగాదాల చరిత్రని పరిశీలిస్తే యీ షరతులు సహేతుకంగానే కనిపిస్తాయి. ఇస్రాయిల్‌కి ఒక దేశంగా వుండటానికి హక్కు లేదనే వాదం క్రమంగా మారిపోయిందనవచ్చు. 1967 యుద్ధం ఫలితంగా విర్రవీడిన, కొత్త సరిహద్దులు పోయి పాతవి తిరిగి రావాలని అరబ్బులు, వారివైపు వాదించేవారు అంటున్నారు. ఇది గనుక జరిగినట్లయితే ఇస్రాయిల్ సంరక్షణకి సంబంధించిన సందేహాలు కొన్ని గుతాయి. అందు చేత నే శ్రీ ఇబాన్ పర్షన్ — విల్ — పేక్, ఇస్రాయిల్ చుట్టూ "సైన్యరహిత ప్రాంతా"ల ని ఏ ఏ మైత్రి కొన్ని హామీలు అడుగుతున్నారు. అరబ్ దేశాల ప్రతినిధులు వీటికి ఎంత వరకు అంగీకరిస్తారో చూడాలి. ఈ ప్రాంతంలో శాంతి సంరక్షణ కోసం ఏ దేశాలసేనలు వుండాలనే ప్రశ్నకూడా కొంతకాలం అందరినీ వేధించకపోదు. తటస్థ దేశాలుగా పేరు వచ్చిన దేశాలలో కొన్ని మొత్తంమీద సోవియట్ యూనియన్‌కి అనుకూలంగా నడుచుకునేవి అయితే మరికొన్ని అంత అనుకూలంగా లేవు. దేశాల పెత్తనం అరబ్బులకీ, ఇస్రాయిలీలకీ ఎంత వరకు వచ్చుతుందో ఊహించటం కష్టం. ముఖ్యంగా కావలసింది ద్వేషాలని తడ్డించగలిగే కార్యక్రమాలు. ప్రస్తుతం అధికారంలోవున్న అరబ్బుపాలకులకి యిని అంత తేలికగా చెయ్యగలిగిన పనులు కావు. ఒక రిద్దరిని మినహాయించినప్పటికీ ఏ అరబ్బు దేశం పాలకుడూ ప్రజాస్వామ్యవాదుల ప్రకారం పైకివచ్చిన వ్యక్తి కాదు. ఇటువంటివారికి ద్వేషాలని రగల్చడం ముఖ్యం. ఇప్పుడు యీ విద్వేషాలు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ యూనియన్‌ల తగాదాలతో ముడిపడుతున్నాయి. శ్రీయుతులు నిక్సన్, బ్రెజ్నేవ్‌ల వంటివారు కొంతవరకు తన "ప్రభావాల"కి సంబంధించిన "లంగాల"ని నిర్ణయించుకున్నప్పటికీ వారి తరువాతివారు యీ నిర్ణయాలకి కట్టుబడివుంటారన్న హామీలు వుండలేవు. ఒకనాటి భారతదేశం మాదిరి సుక్కలైంది. అలాగే జర్మనీ, కొరియా, వియత్నాంలు ఖండలయిపోయాయి. అయిపోయిన వాటికి పరతీర్పుకొనటం అనేది శాశ్వతంగా నిలిచే సిద్ధాంతంకాదు. అరబ్బుదేశాల పాలకులు ఇస్రాయిల్ ఉనికిని హామీవుందబోదని అభయం యిస్తే ఇస్రాయిల్ దేశస్థులలో అత్యధిక సంఖ్యాకులు వాస్తవాలని గుర్తించి రాజీపడి తీరుతారు. గతస్థదేశాలు నిజంగానే తటస్థంగా వుంటే సమస్యల పరిష్కారాలు మరింత తేలికగా జరుగుతాయి.

ఆరు సూత్రాల పథకం ఆంధ్రజాతికే సవాల్

(ఆంధ్రజ్యోతి పత్రికనుండి)

విజయవాడ, అక్టోబరు 28: ఆరు సూత్రాల పథకం ఆంధ్రజాతికి ఒక సవాల్ అనీ, అది వెనుకబడినవర్గాలకు ప్రయోజనకారి అనటం శుద్ధ అబద్ధమనీ జై ఆంధ్ర సమావేశాలలో ఉద్ఘాటించబడింది.

నిన్న పతివిధుల సభలో శ్రీ గొల్లపల్లి సత్యనారాయణ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఈనాటి సమస్యకంతటికీ కారకులైనవారే న్యాయం చెప్పితీరుతామని ప్రగల్భాలు పలికి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. స్థానికులు అనే దానికి యిన్నబడుతున్న నిర్వచనం ప్రకారం నాన్లోకల్ తరగతి ఉద్యోగులకు మరింత అన్యాయం జరుగనున్నదని అర్థమవుతుంది.

శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు తీర్మానాన్ని బలపరుస్తూ ఆరు సూత్రాల పథకం ఆంధ్ర జాతికే సవాలన్నారు. శ్రీ అరుణ్ కుమార్ గూడా యీ సభకాన్న సమర్థించారు. రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణం జరిగిన మరుసటిరోజున సంతాపదినంగా పాటించాలన్న తీర్మానాన్ని శ్రీ జి. సి. కొండయ్య ప్రతిపాదించి ఉద్వేగమాన్ని రెచ్చగొడుతూ మాట్లాడారు.

శ్రీ కె. జగన్నాథరావు తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రజలు కనీసమర్యాదతో పని చేస్తే ఆంధ్రరాష్ట్రం అప్పుడు సమస్యలు వస్తాయన్నారు. సభవారు ఈ తీర్మానాలు గూడా ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఎన్నికకు సంబంధించిన తీర్మానాన్ని శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రతిపాదించి రాష్ట్రంలో జరుగనున్న ఆరు ఉపఎన్నికలలో అందిరాగాంధి కాంగ్రెస్‌ను వోడించాలన్నారు. శ్రీమతి పి. సుశీలమ్మ తీర్మానాన్ని బలపరచారు.

విద్యార్థి నాయకుడు శ్రీ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, ఉప ఎన్నికలలో జై ఆంధ్ర ఫ్రంట్ అభ్యర్థులు విజయం కోసం విద్యార్థులు తమ శక్తి అంతటినీ కేంద్రీకరించి కృషి చేస్తారని ప్రకటించారు.

ఆరు సూత్రాల పథకం వెనుకబడిన వర్గాల వారికి ప్రయోజకారి అనడం శుద్ధ అబద్ధమని శ్రీ ఎన్. వీరాచారి అన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్‌వాదులను విమర్శిస్తూ యీ సభ మరొక తీర్మానం చేసింది. ధరల పెరుగుదలను నిరోధించాలనీ, నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందిస్తే చేయాలనీ రైతులకు ఎరువులు అందజేయాలనీ కోరుతూ కూడా సభవారు తీర్మానించారు.

మృతవీరులకు జోహార్లు అర్పించే తీర్మానం శ్రీ తెన్నేటి ప్రతిపాదించగా ఆమోదించబడింది.

విషయ నిర్ణయ సభ చర్చల వివరాలు

గత 16 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆంధ్ర సమస్యను పరిష్కరించడానికి రాష్ట్రాన్ని ఆంధ్ర, తెలంగాణాలుగా విభజించడం ఒక్కటే సరిఅయిన మార్గమని మెజ్జన్న సాయంకాలం ఇక్కడ జరిగిన జై ఆంధ్ర ఫ్రంటు ద్వితీయ మహాసభల విషయ నిర్ణయక సమావేశం స్పష్టం చేసింది.

ఆరు సూత్రాల పథకం అంటే ఆరు సూత్రాల పథకం కన్నా దుష్టమైనదనీ, దానిని ఆంధ్ర ప్రజలు ఏ మాత్రం అమోదించబోరని సమావేశం పేర్కొన్నది. ఆరు సూత్రాల పథకాన్ని ప్రజలు ఆమోదించడం లేదన్న నమ్మకం ఇందిరాగాంధి ప్రభుత్వానికి కలుగనట్లయితే నిన్నటినుంచి ఆరు వారాలలోగా ఈ సమస్యపై సార్వత్రిక ఎన్నికలు జరిపి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని సమావేశం నవాలు చేసింది.

కృష్ణా జిల్లా, జైసమైక్యవర్గ సంఘం భవనంలో జరిగిన విషయ నిర్ణయ సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. పలు ప్రాంతాలనుంచి వేయిమంది సరకు సభ్యులు హాజరయినారు.

సభవారిముందుంచబడిన దా దా పు తొమ్మిది తీర్మానాలుకూడా ఏకగ్రీవంగానే జై ఆంధ్ర నినాదాలమధ్య ఆమోదించబడినాయి.

ముఖ్యమైన ఆరవ తీర్మానంలో విషయ నిర్ణయసభ దిగువవిధంగా పేర్కొన్నది.

"గత 16 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆంధ్రసమస్య పరిష్కారానికి రాష్ట్రాన్ని ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలుగా విభజించడం ఒక్కటే సరిఅయిన మార్గమని ఈ సభవారు పునరుద్ఘాటిస్తున్నారు. ఆరు సూత్రాల పథకం అనేది ఆంధ్రలో ప్రత్యేక రాష్ట్రం కోర్కెకు దాటిపోని అపూర్వమైన ఉద్యమానికి కారణ భూతమయిన అంశం. సూత్రాల పథకంన్నా దుష్టమయిన పరిణామాలను కలిగి ఉన్నదని ప్రజలకు తెలియబరచదలిచాము.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య విద్యా ఉద్యోగరంగాలలోనే కాకుండా ప్రజాజీవనంలో కూడా పరస్పర ద్వేషాన్ని, జగడాలు పెంగించడానికి ఈ 6 సూత్రాల పథకం ఒక శాశ్వతమయిన సాధనం అవుతుంది.

ఆరు సూత్రాల పథకానికి ఇచ్చిన వివరణల నక్క పథకం ఏమాత్రం పెరుగుకలేదు. నిజానికి పథకానికి ఎలాంటి వివరణ ఇచ్చినా వెనుకగుతెచ్చినా రాష్ట్ర విభజనకు అది ప్రత్యామ్నాయం కాబోదు. వెనుకబడిన ప్రాంతాలకు వెనుకబడిన ప్రజలకు అచ్చిన గొప్ప హామీలు పట్టి మాయగా సభవారు భావిస్తున్నారు. ఆరు సూత్రాల పథకాన్ని ఆంధ్ర ప్రజలు ఆమోదించడంలేదు. ఇందుకు సంబంధించిన అనుమానాలు తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించి ఆరువారాలలోగా ఈ సమస్యపై సార్వత్రిక ఎన్నికలు జరిపి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని సమావేశం నవాలు చేసింది.

ఆరు సూత్రాల పథకం ఆంధ్రజాతికే సవాలని సభవారు కోరారు. ఆరు సూత్రాల పథకం ఆంధ్రజాతికి ఒక సవాలే అనీ, అది వెనుకబడినవర్గాలకు ప్రయోజనకారి అనటం శుద్ధ అబద్ధమనీ జై ఆంధ్ర సమావేశాలలో ఉద్ఘాటించబడింది.

నిన్న పతివిధుల సభలో శ్రీ గొల్లపల్లి సత్యనారాయణ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఈనాటి సమస్యకంతటికీ కారకులైనవారే న్యాయం చెప్తితీరుతామని ప్రగల్భాలు పలికి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారని వ్యాఖ్యానించారు. స్థానికులు అనే దానికి యిన్నబడుతున్న నిర్వచనం ప్రకారం నాన్లోకల్ తరగతి ఉద్యోగులకు మరింత అన్యాయం జరుగనున్నదని అర్థమవుతుంది.

శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు తీర్మానాన్ని బలపరుస్తూ ఆరు సూత్రాల పథకం ఆంధ్ర జాతికే సవాలన్నారు. శ్రీ అరుణ్ కుమార్ గూడా యీ సభకాన్న సమర్థించారు. రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణం జరిగిన మరుసటిరోజున సంతాపదినంగా పాటించాలన్న తీర్మానాన్ని శ్రీ జి. సి. కొండయ్య ప్రతిపాదించి ఉద్వేగమాన్ని రెచ్చగొడుతూ మాట్లాడారు.

శ్రీ కె. జగన్నాథరావు తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రజలు కనీసమర్యాదతో పని చేస్తే ఆంధ్రరాష్ట్రం అప్పుడు సమస్యలు వస్తాయన్నారు. సభవారు ఈ తీర్మానాలు గూడా ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఎన్నికకు సంబంధించిన తీర్మానాన్ని శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రతిపాదించి రాష్ట్రంలో జరుగనున్న ఆరు ఉపఎన్నికలలో అందిరాగాంధి కాంగ్రెస్‌ను వోడించాలన్నారు. శ్రీమతి పి. సుశీలమ్మ తీర్మానాన్ని బలపరచారు.

విద్యార్థి నాయకుడు శ్రీ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, ఉప ఎన్నికలలో జై ఆంధ్ర ఫ్రంట్ అభ్యర్థుల విజయం కోసం విద్యార్థులు తమ శక్తి అంతటినీ కేంద్రీకరించి కృషి చేస్తారని ప్రకటించారు.

ఆరు సూత్రాల పథకం వెనుకబడిన వర్గాల వారికి ప్రయోజకారి అనడం శుద్ధ అబద్ధమని శ్రీ ఎన్. వీరాచారి అన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్‌వాదులను విమర్శిస్తూ యీ సభ మరొక తీర్మానం చేసింది. ధరల పెరుగుదలను నిరోధించాలనీ, నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందిస్తే చేయాలనీ రైతులకు ఎరువులు అందజేయాలనీ కోరుతూ కూడా సభవారు తీర్మానించారు.

మృతవీరులకు జోహార్లు అర్పించే తీర్మానం శ్రీ తెన్నేటి ప్రతిపాదించగా ఆమోదించబడింది.

విషయ నిర్ణయ సభ చర్చల వివరాలు

గత 16 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆంధ్ర సమస్యను పరిష్కరించడానికి రాష్ట్రాన్ని ఆంధ్ర, తెలంగాణాలుగా విభజించడం ఒక్కటే సరిఅయిన మార్గమని మెజ్జన్న సాయంకాలం ఇక్కడ జరిగిన జై ఆంధ్ర ఫ్రంటు ద్వితీయ మహాసభల విషయ నిర్ణయక సమావేశం స్పష్టం చేసింది.

ఆరు సూత్రాల పథకం అనే దీ ఆంధ్రలో ప్రత్యేక రాష్ట్రం కోర్కెకు దాటిపోని అపూర్వమైన ఉద్యమానికి కారణ భూతమయిన అంశం. సూత్రాల పథకంన్నా దుష్టమయిన పరిణామాలను కలిగి ఉన్నదని ప్రజలకు తెలియబరచదలిచామని.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య విద్యా ఉద్యోగరంగాలలోనే కాకుండా ప్రజాజీవనంలో కూడా పరస్పర ద్వేషాన్ని, జగడాలు పెంగించడానికి ఈ 6 సూత్రాల పథకం ఒక శాశ్వతమయిన సాధనం అవుతుంది.

ఆరు సూత్రాల పథకానికి ఇచ్చిన వివరణల నక్క పథకం ఏమాత్రం పెరుగుకలేదు. నిజానికి పథకానికి ఎలాంటి వివరణ ఇచ్చినా వెనుకగుతెచ్చినా రాష్ట్ర విభజనకు అది ప్రత్యామ్నాయం కాబోదు. వెనుకబడిన ప్రాంతాలకు వెనుకబడిన ప్రజలకు అచ్చిన గొప్ప హామీలు పట్టి మాయగా సభవారు భావిస్తున్నారు. ఆరు సూత్రాల పథకాన్ని ఆంధ్ర ప్రజలు ఆమోదించడంలేదు. ఇందుకు సంబంధించిన అనుమానాలు తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించి ఆరువారాలలోగా సార్వత్రిక ఎన్నికలు జరిపి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవలసిందిగా ఈ సభవారు పునరుద్ఘాటిస్తున్నారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయినవారికి సభవారు జోహార్లు అర్పించారు. ప్రముఖ కార్యకర్త శ్రీ ఈదర బాబూరావు, ప్రముఖ పత్రికారచయిత శ్రీ మారేపల్లి రామారావు స్మృతికి సభవారు సంతాపం ప్రకటించారు.

జై ఆంధ్ర ఉద్యమం సమయంలో పెట్టబడిన కేసులను వెంటనే ఉపసంహరించాలని సభవారు కోరారు. మూడు రోజులు నెల్లూరులో మృతవీరుల స్మారకార్థం తోలగించిన వేయడానికి అరిగిన ప్రయత్నాన్ని సభవారు ఖండించారు.

ముఖ్యమంత్రి పదవీ విరమణ ఏర్పాటుకు నిరసన

ఆరుసూత్రాల పథకం ప్రతిపాదికగా మంత్రివర్గం ఏర్పడినట్లయితే ఆ రోజును సంతాపదినంగా పాటించాలని సభవారు తీర్మానించారు. మంత్రుల ప్రమాణస్వీకారోత్సవం జరిగిన రోజుకు మరుసటిరోజున నిరసన ప్రదర్శనలు జరపాలని జై ఆంధ్ర ఫ్రంటు శాఖలకు ఉద్యోగులకు, కార్మికులకు సభ విజ్ఞప్తి చేసింది. ఉద్యోగులు, కార్మికులు బోజన విరామసమయంలో ప్రదర్శనలు జరపాలని సభ సూచించింది. ఆరుసూత్రాల పథకాన్ని తిరస్కరించి రాష్ట్ర విభజన కొరుతూ జహిరంగ సభలు జరపాలని, నిషేధాజ్ఞలు విధించబడినట్లయితే నాటిని ఉల్లంఘించి అరెస్టు కావడానికి సిద్ధపడాలని ప్రజల సభవారు విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా అన్ని చోట్లలోను సత్యాగ్రహాలను నిర్వహించడానికి సంఘాలను ఏర్పాటు చెయ్యాలని 1974 జనవరి ఒకటవ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహం నడపడానికి సమాయత్తం కావాలని సభవారు కోరారు.

ఉప ఎన్నికలు

రాష్ట్రంలో ఆరు ఉప ఎన్నికలు జరుగనున్నాయని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొర్కెను దృష్టిలో పెట్టుకుని యావత్ శక్తిని కేంద్రీకరించి ఈ ఎన్నికలలో కృషి చెయ్యాలని జై ఆంధ్ర ఫ్రంటు శాఖలకు, ఆంధ్ర ప్రజలకు సభవారు విజ్ఞప్తి చేశారు.

శ్రీ తెన్నేటి ప్రసంగం

సభాధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ ఆరు సూత్రాల పథకం ఆంధ్ర జాతికి ఒక సవాలనీ, అది వెనుకబడినవర్గాలకు ప్రయోజనకారి అనటం శుద్ధ అబద్ధమనీ జై ఆంధ్ర సమావేశాలలో ఉద్ఘాటించబడింది.

నిన్న పతివిధుల సభలో శ్రీ గొల్లపల్లి సత్యనారాయణ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఈనాటి సమస్యకంతటికీ కారకులైనవారే న్యాయం చెప్తితీరుతామని ప్రగల్భాలు పలికి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారని వ్యాఖ్యానించారు. స్థానికులు అనే దానికి యిన్నబడుతున్న నిర్వచనం ప్రకారం నాన్లోకల్ తరగతి ఉద్యోగులకు మరింత అన్యాయం జరుగనున్నదని అర్థమవుతుంది.

శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు తీర్మానాన్ని బలపరుస్తూ ఆరు సూత్రాల పథకం ఆంధ్ర జాతికే సవాలన్నారు. శ్రీ అరుణ్ కుమార్ గూడా యీ సభకాన్న సమర్థించారు. రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణం జరిగిన మరుసటిరోజున సంతాపదినంగా పాటించాలన్న తీర్మానాన్ని శ్రీ జి. సి. కొండయ్య ప్రతిపాదించి ఉద్వేగమాన్ని రెచ్చగొడుతూ మాట్లాడారు.

శ్రీ కె. జగన్నాథరావు తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రజలు కనీసమర్యాదతో పని చేస్తే ఆంధ్రరాష్ట్రం అప్పుడు సమస్యలు వస్తాయన్నారు. సభవారు ఈ తీర్మానాలు గూడా ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఎన్నికకు సంబంధించిన తీర్మానాన్ని శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రతిపాదించి రాష్ట్రంలో జరుగనున్న ఆరు ఉప ఎన్నికలలో అందిరాగాంధి కాంగ్రెస్‌ను వోడించాలన్నారు. శ్రీమతి పి. సుశీలమ్మ తీర్మానాన్ని బలపరచారు.

విద్యార్థి నాయకుడు శ్రీ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, ఉప ఎన్నికలలో జై ఆంధ్ర ఫ్రంటు అభ్యర్థుల విజయం కోసం విద్యార్థులు తమ శక్తి అంతటినీ కేంద్రీకరించి కృషి చేస్తారని ప్రకటించారు.

ఆరు సూత్రాల పథకం వెనుకబడిన వర్గాల వారికి ప్రయోజకారి అనడం శుద్ధ అబద్ధమని శ్రీ ఎన్. వీరాచారి అన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్‌వాదులను విమర్శిస్తూ యీ సభ మరొక తీర్మానం చేసింది. ధరల పెరుగుదలను నిరోధించాలనీ, నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందిస్తే చేయాలనీ రైతులకు ఎరువులు అందజేయాలనీ కోరుతూ కూడా సభవారు తీర్మానించారు.

మృతవీరులకు జోహార్లు అర్పించే తీర్మానం శ్రీ తెన్నేటి ప్రతిపాదించగా ఆమోదించబడింది.

పి.వి.నాయకత్వానికి 127 గురు లెజిస్లేటర్ల మద్దతు వున్నదట!

బెంగుళూరు, అక్టోబరు 29: ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ పార్టీలోని 214 మంది సభ్యులలో దాదాపు 127 మంది మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వాన్ని బలపరుస్తున్నారని శ్రీమతి గాంధిని నిన్న యిక్కడ కలుసుకున్న 38 మంది ఆంధ్ర లెజిస్లేటర్లు తెలియచేశారు.

తామంతా నమ్మైక్యతా వాదులమనీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నాయకత్వాన్ని బలపరచేవారమనీ వారు విదితం చేశారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణ జరిపినప్పుడు అల్పసంఖ్యాక, బలహీనవర్గాల ప్రతినిధినే ముఖ్యమంత్రిగా చేయాలని ప్రధానికి వారు అర్థించారు.

రాష్ట్రంలో ఏర్పాటు చేయబడనున్న మంత్రివర్గంలోనూ ఇకపై ఏర్పాటు కానున్న శాసన సభలలోనూ వెనుకబడిన తరగతుల వారికీ, అల్పసంఖ్యాక వర్గాలవారికీ 60 శాతం ప్రాతినిధ్యం లభించేట్లు చూడాలని కూడా వారు ప్రధానిని అర్థించారు. ప్రధానిని కలుసుకున్న శాసనసభ్యులలో కొందరు మాజీముఖ్యమంత్రులు కూడా వున్నారు.

ఆంధ్ర లెజిస్లేటర్లు చెప్పిన విషయాలు ప్రధాని శ్రద్ధగా విన్నారనీ, నాయకత్వ సమస్యను పరిష్కరించే నిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షుడు డా. శర్మ, దేవీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ హైదరాబాదు వచ్చినప్పుడు ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకోగలరని ప్రధానికి హామీ యిచ్చారనీ తెలుస్తున్నది.

నాయకత్వం సమస్యను పూర్తిగా లెజిస్లేచర్ పార్టీకే వదలివేయాలని లెజిస్లేటర్లలో కొద్దిమంది ప్రధానికి సూచించారు.

ప్రధానిని కలుసుకున్నవారిలో ఒకరైన మాజీమంత్రి శ్రీ జి. సోమశేఖర్ తామంతా ఆరు సూత్రాల పథకం పూర్తిగా అమలుచేయబడాలని కోరుతున్నట్లు ప్రధానికి చెప్పారు. జిల్లా పరిషత్‌లనూ, గ్రామ పంచాయతీలూ రద్దు చేయాలనికూడా ఆయన గట్టిగా అర్థించారు. రాష్ట్రానికి ఎరువుల తనంతగా సరఫరా అయ్యేట్లు చూడాలనికూడ ఆయన ప్రధానిని అర్థించారు.

ప్రధానిని కలుసుకున్నవారిలో శ్రీయుతులు రాజారాం, మహేంద్రనాథ్, రాజమల్లు, అంజయ్య, తులసీదాస్, కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్యామారావు, ఎల్లప్ప, జె. తిప్పస్వామి, శేకవులు, డా. ఆనందబాయ్, డా. సి. వి. ఎల్. నారాయణ, శ్రీ జోనెక్కల చక్రాల తిరుపతిరాజు, పి. వి. ఆర్. కుట్టిమోహన్, శ్రీమతి లక్ష్మీదేవి వున్నారు.

కొత్త ముఖ్యమంత్రిని నిర్ణయించేటప్పుడు రాష్ట్రానికి చెందిన ఎ. ఐ. సి. సి, సభ్యుల అభిప్రాయాలనుకూడ తెలుసుకోవాలని డా. సి. వి. ఎల్. నారాయణ ప్రధానికి సూచించారు.

నవంబరు 1 న అసమ్మతి దినం

తెలంగాణా విద్యార్థులకు పిలుపు

హైదరాబాదు, అక్టోబరు 29: జంట నగరాలలోని జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థి ప్రతినిధులు మొన్న ఇక్కడ తెలంగాణా ప్రజాసమితి కేంద్ర కార్యాలయంలో సమావేశమై ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటైన నవంబరు 1 న అసమ్మతి దినం జరుపనిశ్చయించారు.

ఆరోజు ఉదయం 11 గంటలకు ప్రదేశ వర్శిని కళాశాల నుంచి రాజభవన్‌కు పూరేగింపు జరిపి ఆరు సూత్రాల పథకానికి నిరసన తెలుపడానికి నిశ్చయించినట్లు తెలంగాణా విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యుడు శ్రీ పి. ముత్యాలరావు ఒక ప్రకటనలో తెలియచేశారు.

మొన్న ఇక్కడ జరిగిన విద్యార్థి కార్యాచరణ సమితి సమావేశం వేర్పాటు కోర్కెను పునరుద్ఘాటిస్తూ ఒక తీర్మానం చేసింది,

తెలంగాణా ప్రాంతమంతటా విద్యార్థులు తరగతులకు హాజరుకాకుండా నవంబరు 1 న అసమ్మతి దినం జరపాలని కోరింది.

సిరియాకు సోవియట్ పర్యవేక్షకుల రాక

టిరూట్, అక్టోబరు 28: సోవియట్ ప్రతినిధులతో పది రవాణా విమానాలు సిరియాకు చేరుకున్నాయనీ, యుద్ధ విరమణ తీర్మానాన్ని అమలుజరుపడాన్ని గురించి వీరు పరిశీలిస్తారనీ, అల్‌నహార్ పత్రిక నేడిక్కడ ప్రకటించింది. అతి విశ్వసనీయమైన పద వృత్తి వర్గాలనుకూడా యీ పత్రిక ఉదహరించింది.

తిరుమల నంబి నివాసస్థలం తీర్థస్థలంగా రూపొందించాలని సూచన

తిరుపతి, అక్టోబరు 28: శ్రీ వెంకటేశ్వర స్వామిని సేవిస్తూ తిరుమలలో తిరుమల నంబి నివాస ముండిన చోటును తీర్థస్థలంగా రూపొందించాలని, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎన్. కృష్ణస్వామిరెడ్డి, టి. టి. డి కార్యనిర్వహణాధికారికి విజ్ఞప్తి చేశారు.

గత సాయంత్రం యిక్కడ శ్రీ త్యాగరాజస్వామి ట్రస్టు భవనంలో శ్రీశైలపూర్ణుని (తిరుమల నంబి) 10వ శతజయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ, శ్రీ వైష్ణవానికి ఎంతో చోదం చేసిన తిరుమలనంబిని, శ్రీ వైష్ణవులు భక్తి ప్రపత్తులతో జ్ఞాపకముంచుకోవాలని న్యాయమూర్తి శ్రీ కృష్ణస్వామిరెడ్డి అన్నారు. తిరుమల నంబి కృషి వలన, ప్రభావం వలన శ్రీ రామానుజులు విశిష్టాద్వైతి అయ్యారని, లేకపోతే అద్వైతి అయివుండేవారని ఆయన అన్నారు.

టి. టి. డి. కార్యనిర్వహణాధికారి శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం ప్రత్యేక సంచికను విడుదల చేస్తూ తిరుమలలో తిరుమలనంబి నివాస స్థలాన్ని అభివృద్ధి పరచేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. శ్రీ అగ్నిహోత్రం లాలాచార్యకూడా ఉపన్యసించారు.

న్యాయమూర్తి శ్రీ కృష్ణస్వామి రెడ్డిని శాలువతో సన్మానించారు.

సభకు శ్రీ ఎం. అనంత శయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

